




# కరపత్రం

SINCE 2014

శనివారం మే 23, 2026 సంపుటి : 2 సంచిక : 221 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4




### కిడ్నీ మార్పిడి చికిత్సల్లో నిమ్స్ ఘనత

## వైద్య బృందాన్ని అభినందించిన సిఎం రేవంత్



**హైదరాబాద్,మే22 :**
కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్స్‌లో అరుదైన మైలురాయిని అందుకున్న నిమ్స్ వైద్య బృందానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కిడ్నీ మార్పిడి చికిత్సలో దేశంలోనే అరుదైన రికార్డు నమోదు చేసింది. నిమ్స్ యూరాలజీ విభాగం ఇప్పటివరకు 2,000 కిడ్నీ ట్రాన్స్‌ఎ÷-లాంట్స్ పూర్తి చేసింది. కిడ్నీ మార్పిడిలో దక్షిణ భారత దేశంలో నిమ్స్ నంబర్ వన్‌గా నిలిచింది. దేశంలో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్స్‌లో గుజరాత్‌లోని ఐకేడీఆర్‌సీ మొదటి స్థానంలో ఉంది. రెండో స్థానంలో లూథియానా క్రిస్టియన్ కాలేజీలో ఉండగా.. నిమ్స్ మూడో స్థానంలో నిలిచింది. ఈ అరుదైన మైలురాయిని సాధించి కిడ్నీ బాధితులకు విశేష సేవలు అందించిన నిమ్స్ వైద్య బృందానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ 2,000 మందిలో 1,900 మంది అంటే 95? మంది రాజీవ్ ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా కిడ్నీ మార్పిడి చేయించుకోవటం విశేషం. 2023 జనవరి నుంచి గడిచిన మూడేళ్ల నాలుగు నెలల్లోనే.. 500 కిడ్నీ మార్పిడిలు చేసి నిమ్స్ రికార్డు నెలకొల్పింది.



## డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో రోల్ మోడల్ గా తెలంగాణ...

- ♦ పౌర సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా 'కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్'
- ♦ ఇన్నోవేషన్స్, టాలెంట్, ఎకనామిక్ గ్రోత్ ను అనుసంధానించేలా 'ఎకో సిస్టం'
- ♦ 'డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ ఫైనాన్స్ సమ్మిట్ 2026'లో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,మే22 :**
డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇందులో భాగంగా... ప్రభుత్వ పౌర సేవల్ని మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా ప్రజల ముంగిటకే చేర్చేలా ఒక ప్రత్యేక కాంప్రహెన్సివ్ రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామన్నారు. దిఇన్సిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) ఆధ్వర్యంలో శుక్రవారం నోవాటెల్ హెచ్ఐసీసీలో నిర్వహించిన 'డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ సమ్మిట్ 2026'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ప్రస్తుతం గ్లోబల్ ఎకానమీ ఊహించని వేగంతో డిజిటల్ వైపు దూసుకుపోతోందని, సంప్రదాయ పద్ధతుల స్థానంలో వ్యవస్థను రీ-డ్జిన్ చేసే సరికొత్త డిజిటల్ ఈక్వేషన్స్ తెరపైకి వచ్చాయన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ కు అనుగుణంగా మార్పుల్ని అందిపుచ్చుకునే దేశాలకే భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రపంచం లోనే అతిపెద్ద డిజిటల్ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందన్నారు. డిజిటల్ పేమెంట్స్ నుంచి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్టక్చర్ వరకు... మనం సాధిస్తున్న పరివర్తనను ప్రపంచం ఆసక్తిగా గమనిస్తోందన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో భారత్ సాధిస్తున్న ప్రగతికి తెలంగాణ ఒక గ్రోత్ ఇంజన్ లా మారిందన్నారు. భావితరాల అవసరాలకు అనుగుణంగా నెక్ట్స్ జనరేషన్ ఇన్నోవేషన్స్, టాలెంట్, ఎకనామిక్ గ్రోత్.. ఈ మూడింటినీ నడిపించే ఒక బలమైన ఎకోసిస్టంను ఇప్పటి నుంచే అభివృద్ధి చేస్తున్నామన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో మన వాటాను10 శాతానికి చేర్చాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నామన్నారు. ఒకప్పుడు కేవలం సంప్రదాయ బుక్ కీపింగ్, అకౌంట్స్ ఆడిటింగ్‌కే పరిమితమైన సీఏలు.. నేడు కార్పొరేట్ సంస్థలకు 'స్ట్రాటజిక్ బిజినెస్ అడ్వైజర్స్'గా రూపాంతరం చెందారన్నారు.

మిగతాది 2లో



### అదనపు ఆదాయ వనరుల

## పెంపుపై దృష్టి పెట్టండి

- ▪ లీకేజీలను అరికట్టి, బడ్జెట్ లక్ష్యాలను అందుకోవాలి
- ▪ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్,మే22 :**
రాష్ట్ర ఆర్థిక పురోగతిని పరుగులు పెట్టించేందుకు, ఈ ఆర్థిక సంవత్సరం బ్జడెట్ అవసరాలకు అనుగుణంగా అదనపు ఆదాయ వనరులను సమకూర్చుకోవడంపై అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన 'రిసోర్స్ మొబిలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ' ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ కీలక భేటీకి కమిటీ సభ్యులైన నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అదనపు ఆదాయ మార్గాల అన్వేషణ, వివిధ శాఖల ప్రగతిపై మంత్రుల బృందం అధికారులతో కలిసి లోతుగా సమీక్షించింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించనున్న బ్జడెట్ అంచనాలకు అనుగుణంగా నిధుల సమీకరణ జరగాలని స్పష్టం చేశారు. బడ్జెట్ లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు లీకేజీలను పూర్తిగా అరికట్టాలని, అందుబాటులో ఉన్న అన్ని రకాల ఆదాయ వనరులను పూర్తి స్థాయిలో అందిపుచ్చుకోవాలని ఆదేశించారు. ముందస్తుగా నిర్దేశిరచుకున్న టైమ్ లైన్ ప్రకారమే అన్ని శాఖల అధికారులు ఆదాయాన్ని పెంపొందించేందుకు శ్రమించాలని స్పష్టం చేశారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఈ సమావేశం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల ఉన్నతాధికారులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరు కావాలన్నారు. అనివార్య కారణాలవల్ల ఈ సమావేశానికి రానటువంటి వారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరవ్వాలని ఆదేశించారు. రాష్ట్ర ఖజానాకు గండి కొడుతున్న అక్రమార్కులపై కఠినంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను అధికారులను ఆదేశించారు .

### గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు

## ఊతమివ్వాలి

- » వ్యవసాయాధార పరిశ్రమలకు రుణాలు పెంచాలి
- » సంప్రదాయ వ్యవసాయ రునాలకే పరిమితం కారాదు
- » బ్యాంకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల సూచన




2లో..

**హైదరాబాద్,మే22 :**
తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో బ్యాంకులు చురుకైన భాగస్వాములు కావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రజా భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. బ్యాంకర్లు కేవలం సాంప్రదాయ పంట రుణాలకే పరిమితం కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి రుణాల పంపిణీని భారీగా పెంచాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గ్రామీణ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయమని, ఈ అవకాశాన్ని బ్యాంకులు ఉపయోగించుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## తెలంగాణ విద్యా రంగంలో సంచలనం

- » విద్యా కమిషన్ చైర్మన్ పదవికి ఆకునూరి మురళి రాజీనామా
- » విద్యారంగంలో అనేక మార్పులు సూచిస్తూ నివేదిక
- » అంతలోనే రాజీనామా చేయడంపై సర్వత్రా చర్చ




**హైదరాబాద్,మే22 :**
తెలంగాణ విద్యా రంగంలో సంచలనం చోటుచేసుకుంది. రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్, మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తన పదవికి రాజీనామా చేశారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను ఈ కీలక బాధ్యతల్లో నియమించింది.

## పదేపదే కొందరికే రిజర్వేషన్లు ఇస్తే ఎలా

- » మిగతా వారికి కూడా ఈప్రయోజనం అందవద్దా
- » కొందరికే రిజర్వేషన్లు దక్కితే మిగతా ప్రజలు ఏం కాను
- » ఇలా అయితే దేశంలో రిజర్వేషన్ల నుంచి బయటపడేనా
- » ఐఎఎస్ తల్లిదండ్రుల పిల్లలకు రిజర్వేషన్లు అవసరమా
- » సుప్రీం ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,మే22 :**
రిజర్వేషన్లపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. కొందరే వీటిని పదేపదే అనుభవించడం ద్వారా మిగతావారికి అడ్డుపడుతున్నారని అభిప్రాయపడింది. గతంలో సిజెఐగా పనిచేసిన బిఆర్ గవాయ్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు.



మిగతాది 2లో

### ఫ్యూచర్ సిటీ పేరుతో

## రియల్ వ్యాపారం

- » బిఆర్ఎస్ రాగానే ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తాం
- » మాజీమంత్రి హరీష్ రావు హెచ్చరిక



**హైదరాబాద్,మే22 :**
బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న మాజీ మంత్రి.. కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఫార్మా సిటీకి మాత్రమే కేంద్ర పర్యావరణశాఖ అనుమతి ఇచ్చిందని తెలిపారు. డీవియేషన్ ఉంటే రైతుల భూములు వెనక్కి ఇవ్వాలని చట్టంలో ఉందని వెల్లడించారు.

2లో..



### మలేషియాలో 6న తెలంగాణ

## ఆవిర్భావ వేడుకలు

- ▪ ముఖ్య అతిథిగా హాజరు కానున్న కెటిఆర్
- ▪ బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

**హైదరాబాద్,మే22 :**
మలేషియా తెలంగాణ అసోసియేషన్, బీఆర్ఎస్ మలేషియా సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 6 న కౌలాలంపూర్‌లో జరిగే తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ రామారావు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమ బ్రోచర్‌ను మాజీ మంత్రి ,ఎమ్మెల్యే జి .జగదీశ్ రెడ్డి

## ఎంబీబీఎస్ విద్యార్థినికి కేటీఆర్ భరోసా



**హైదరాబాద్:**
ఎంబీబీఎస్ విద్యార్థిని గౌరీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భరోసా కల్పించారు. కొల్లాపూర్ నియోజకవర్గం కల్వారాలకు చెందిన బొరెల్లి గౌరి.. పటాన్‌చెరులోని మహేశ్వర మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ చదువుతోంది. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకపోవడంతో ఫీజులు చెల్లించడానికి ఆమె కుటుంబం ఇబ్బంది పడుతోంది.

2 లో



## జనగామ జిల్లాలో విషాదం.. ఆలయ కోనేరులో అర్చక తండ్రీకొడుకుల మృతదేహాలు!

జనగామ జిల్లాలో విషాద ఘటన జరిగింది. ఆలయ కోనేటిలో అర్చకులైన తండ్రీ కొడుకుల మృతదేహాలు లభ్యం కావడం కలకలం రేపింది. 2026 మే 22న లింగాల ఘనపూర్ మండలం బండ్లగూడెం

## 2000 కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్స్

- ▪ అరుదైన రికార్డ్ సాధించిన నిమ్స్
- ▪ అభినందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

**హైదరాబాద్,మే22 :**
నిమ్స్ హాస్పిటల్ మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. దేశంలో 2 వేల కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్లు చేసిన ప్రభుత్వ హాస్పిటల్‌గా రికార్డు సృష్టించింది.



మిగతాది 2లో

# పదేపదే కొందరికే రిజర్వేషన్లు ఇస్తే ఎలా

మొదటి పేజీ తరువాయి

తాజాగా ఇప్పుడు సుప్రీం ధర్మాసనం కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. వెనుకబడిన తరగతుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్ ప్రయోజనాలను కొనసాగించాలని కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉన్నత స్థితికి చేరుకున్న కుటుంబాలు పదేపదే రిజర్వేషన్ ప్రయోజనాలు పొందడంపై ఆందోళన వ్యక్తం చేసింది.దేశంలో రిజర్వేషన్ల ఫలాలు అందుకొని సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరిన కుటుంబాలు.. తరతరాలుగా అదే కోటాను కోరుకోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'తల్లిదండ్రులు ఇద్దరూ ఐఏఎస్ అధికారులై, ప్రభుత్వ సర్వీసుల్లో ఉంటూ పూర్తి స్థాయిలో స్థిరపడినప్పుడు, ఇక వారి పిల్లలకు రిజర్వేషన్ల కోటా ఎందుకని అత్యున్నత న్యాయస్థానం సంచలన ప్రశ్నలు సంధించింది. వెనుకబడిన వర్గాల్లోని 'క్రీమీలేయర్' పరిమితులు, రిజర్వేషన్ల మినహాయింపులపై దాఖలైన పిటిషన్లను విచారించిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న మాట్లాడుతూ.. విద్య, ఆర్థిక సాధికారత ద్వారా సమాజంలో ఒక స్థాయి లభిస్తుందని పేర్కొన్నారు. 'రిజర్వేషన్ల ద్వారా ఒకసారి ఉన్నత స్థాయికి చేరుకున్నాక కూడా, మళ్లీ వారి పిల్లల కోసం కోటాను ఆశించడం సరికాదు. ఇలాగైతే మనం రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేం. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాల్సి ఉందని వ్యాఖ్యానించారు. ఒక వ్యక్తి సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉండవచ్చుని.. కానీ, రిజర్వేషన్ల ప్రయోజనం పొంది తల్లిదండ్రులు ఉన్నత స్థానాలకు వెళ్లినప్పుడు వారి పిల్లల పరిస్థితి మారుతుందని, ఇక్కడ ఒక సమతుల్యత అవసరమని కోర్టు స్పష్టం చేసింది. ఒకే కుటుంబంలో ఉన్నత వర్గాలే అన్ని అవకాశాలను చేజిక్కించు కుంటే, అదే వర్గంలోని అత్యంత వెనుకబడిన పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. రిజర్వేషన్ల ఫలాలు కేవలం కొందరికే పరిమితం కాకుండా, సమాజంలో కిందిస్థాయిలో ఉన్న చివరి వ్యక్తికి కూడా అందాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుతం ఓబీసీలకే పరిమితమైన 'క్రీమీ లేయర్' నిబంధనలను, మరింత శాస్త్రీయంగా అమలు చేయడంపై న్యాయస్థానం దృష్టి సారించింది. 1992 నాటి చారిత్రాత్మక 'ఇంద్ర సాహ్ని' కేసులో సుప్రీంకోర్టు ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లను సమర్థిస్తూనే, వారిలో 'క్రీమీలేయర్' వర్గాలను మినహాయించాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం వార్షిక ఆదాయం రూ. 8 లక్షలు దాటిన వారితో పాటు.. ఉన్నత రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు, ఐఏఎస్, ఐపీఎస్ వంటి సీనియర్ బ్యూరోక్రాట్లు, మిలిటరీలో టాప్ ఆఫీసర్ల పిల్లలను ఆదాయంతో సంబంధం లేకుండా క్రీమీలేయర్ కింద పరిగణించి కోటా నుంచి మినహాయిస్తున్నారు. అయితే, ఈ మినహాయింపులను సవాల్ చేస్తూ కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఇక, ఈ కేసులో సుప్రీంకోర్టు.. కేంద్ర ప్రభుత్వానికి, ఇతర సంబంధిత వర్గాలకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాలి

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో క్రెడిట్–డిపాజిట్ నిష్పత్తి రికార్డు స్థాయిలో 130.78 శాతం నమోదు కావడం గొప్ప విశేషం అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బ్యాంక్ డిపాజిట్లు రూ.9.43 లక్షల కోట్లుగా ఉంటే, అడ్వాన్సులు (రుణాలు) రూ.12.33 లక్షల కోట్లకు చేరాయి. వ్యవసాయ రంగానికి

రుణాల పంపిణీలో రాష్ట్రం అద్భుతమైన ప్రగతిని సాధించింది. నిర్ణీత లక్ష్యం కంటే ఎక్కువగా 102 శాతం ప్రగతిని నమోదు చేయడం హర్షణీయం. రాష్ట్రంలో పంట రుణాల పంపిణీ రూ.75,486 కోట్లకు చేరిందని, వ్యవసాయ రంగానికి మొత్తంగా రూ.1.68 లక్షల కోట్ల రుణాలను బ్యాంకులు అందజేశాయి. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రుణ సంస్కృతి తిరిగి పునరుద్ధరించబడింది. ప్రభుత్వ నిర్ణయాల వల్ల బ్యాంకులలో వ్యవసాయ నిరర్ధక ఆస్తులు 5.23 శాతం నుంచి 4.71 శాతానికి తగ్గాయి. తెలంగాణలో ఉద్యానవన రంగంతో పాటు ఆయిల్ పామ్ సాగుకు అపారమైన అవకాశాలు ఉన్నాయని మంత్రి అన్నారు. ఈ రంగాలకు బ్యాంకులు పెద్దపీట వేయాలి. పంట నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు వీలుగా గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీలు, సైలోల నిర్మాణానికి బ్యాంకులు ఉదారంగా రుణాలు ఇవ్వాలి. అలాగే రాష్ట్రంలో ఉన్న దాదాపు వెయ్యి రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు తగిన ఆర్థిక మద్దతు అందించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉంది. వ్యవసాయాన్ని ఆధునికీకరించేందుకు, యాంత్రీకరణను ప్రోత్సహించేందుకు గానూ ప్రభుత్వం రూ.147.91 కోట్ల బ్జడెట్‌ను కేటాయించింది. కౌలు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో పంట రుణాలు అందేలా బ్యాంకులు బాధ్యత తీసుకోవాలి. వీటితో పాటూ పర్యావరణ హితమైన సోలార్ వ్యవసాయం, మైక్రో ఇరిగేషన్ పద్ధతులకు రుణ సదుపాయాన్ని గణనీయంగా పెంచాలని మంత్రి తెలిపారు.

## అదనపు ఆదాయ వనరుల పెంపుపై దృష్టి పెట్టండి

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర క్యాబినెట్ గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు.. మే 28 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సవరించిన భూముల మార్కెట్ విలువలు అమలులోకి రానున్నాయని అధికారులు ఈ సమావేశం లో మంత్రుల బృందానికి వివరించారు. దీని ద్వారా రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అలాగే పరిశ్రమల శాఖకు సంబంధించిన 'హిల్ట్ పాలసీ గైడ్‌లైన్స్' సిద్ధమయ్యాయని, వీటికి సంబంధించిన ఉత్తర్వులు తక్షణమే వెలువడనున్నాయని అధికారులు వెల్లడించారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ , పరిశ్రమలు, రిజిస్ట్రేషన్లు, మైనింగ్, రెవెన్యూ, రవాణా తదితర కీలక శాఖలలో ప్రస్తుత వనరుల పురోగతి, రాబోయే రోజుల్లో సాధించాల్సిన ఆదాయ లక్ష్యాలపై మంత్రుల బృందం అధికారులకు దిశా నిర్దేశర చేసింది. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ÷నాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, మైన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, రెవిన్యూ సెక్రటరీ లోకేష్ కుమార్, టీజీఐఐసీ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

## 2000 కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్స్

మొదటి పేజీ తరువాయి

1989లో నిమ్స్‌లో తొలి కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయగా, తాజాగా 2000ల కిడ్నీ ట్రాన్స్‌ఎ÷–లాంట్ సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేసినట్టు నిమ్స్ డైరెక్టర్, డాక్టర్ బీరప్ప శుక్రవారం ప్రకటించారు. నిమ్స్ యూరాలజీ, నెఫ్రాలజీ విభాగం డాక్టర్లు, సిబ్బంది అద్భుతమైన పనితీరుతోనే ఈ అచీవ్‌మెంట్‌ను సాధించగలిగామని బీరప్ప తెలిపారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిమ్స్‌కు సంపూర్ణ సహకారం అందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకి బీరప్ప కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు 2000 మంది కిడ్నీ రోగులకు నూతన జీవితం ప్రసాదించిన నిమ్స్.. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద అండగా నిలిచింది. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సల్లో దాదాపు 95 శాతం మంది రోగులు ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎంఆర్ఎఫ్) ద్వారా పూర్తిగా ఉచితంగా చికిత్స పొందినట్లు బీరప్ప వెల్లడించారు. శస్త్రచికిత్స మాత్రమే కాకుండా, అవయవ మార్పిడి అనంతరం జీవితాంతం అవసరమయ్యే మందులను కూడా ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిమ్స్ యూరాలజీ విభాగం హెడ్, డాక్టర్ రాహుల్ రాజ్‌ను బీరప్ప అభినందించారు. యూరాలజీ విభాగం ఆధ్వర్యంలోనే ఈ ఘనత సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. క్లిష్టమైన బహుళ రక్తనాళాల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు, చిన్నారుల్లో ట్రాన్స్‌ఎ÷–లాంట్లు, రీ–ట్రాన్స్‌ప్లాంట్లు వంటి సవాలుతో కూడిన ఆపరేషన్లను యూరాలజీ టీమ్ విజయవంతంగా నిర్వహించిందని ఆయన పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలో ప్రభుత్వ హాస్పిటల్‌లో తొలి రోబోటిక్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ కూడా నిమ్స్‌లోనే నిర్వహించడం విశేషం.నిమ్స్ వైద్య బృందం సాధించిన ఈ అరుదైన ఘనతపై ఆరోగ్యశాఖమంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందనలు తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లోనూ అత్యాధునిక వైద్యం అందించగల సామర్థ్యం తెలంగాణకు ఉందని నిమ్స్ మళ్లీ మళ్లీ నిరూపిస్తోందన్నారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో అవయవ మార్పిడి సేవలను మరింత విస్తరించి, పేదలకు ఉచితంగా అత్యాధునిక, ఖరీదైన వైద్య సేవలు అందిం చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ఇటీవల గాంధీ హాస్పిటల్‌లో 6 మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లతో పాటు అత్యాధునిక వసతులతో కూడిన ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. అలాగే, సనత్‌నగర్‌లోని టిమ్స్ హాస్పిటల్‌లో కూడా ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ ఎక్సలెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్గాన్ రిట్రైవల్ సెంటర్లను సైతం అందుబాటులోకి తీసుకొస్తు న్నామని మంత్రి వెల్లడించారు. దీంతో ప్రభుత్వ రంగంలోనే అత్యాధునిక అవయవ మార్పిడి సేవలు మరింత విస్తృతంగా అందుబాటులోకి వస్తాయన్నారు.

## కేంద్రానికి ఆర్‌బిఐ శుభవార్త
## రూ.2.87 లక్షల కోట్లు డివిడెండ్ ప్రకటన

కేంద్ర ప్రభుత్వానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుడ్‌న్యూస్ చెప్పింది. 2025–26 ఆర్థిక సంవత్సరానికి రూ.2.87 లక్షల కోట్లు డివిడెండ్ రూపంలో చెల్లించనున్నట్లు శుక్రవారం ప్రకటించింది. ఆర్‌బీఐ ఏటా మిగులు నిధులను కేంద్ర ప్రభుత్వానికి డివిడెండ్ రూపంలో చెల్లిస్తుంది. ప్రస్తుత భౌగోళిక రాజకీయ అనిశ్చిత పరిస్థితుల్లో ప్రభుత్వానికి ఈ మొత్తం ఊరట కల్పించే అంశం. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలో ఆర్‌బీఐ సెంట్రల్ బోర్డు డైరెక్టర్లు నిర్వహించిన 623వ సమావేశంలో డివిడెండ్ చెల్లింపులపై నిర్ణయం తీసుకున్నారు. ఈ స్థాయిలో డివిడెండ్ చెల్లించడం ఇదే తొలిసారి. దేశీయ, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, భయాందోళనల ముప్పును సమీక్షించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్‌బీఐ ఓ ప్రకటనలో పేర్కొంది. దేశ, విదేశీ సెక్యూరిటీలపై వడ్డీ, సేవలపై రుసుములు, కమిషన్లు, విదేశీ మారకపు ద్రవ్యం లావాదేవీలపై లాభం, అనుబంధ సంస్థల నుంచి ప్రతిఫలం రూపేణ ఆర్‌బీఐకు ఆదాయం లభిస్తుంది. కరెన్సీ నోట్ల ముద్రణ, డిపాజిట్లు–రుణాలపై వడ్డీల చెల్లింపులు, సిబ్బంది జీతభత్యాలు–పింఛన్లు, కార్యాలయాల నిర్వహణ ఖర్చులు, ఆకస్మిక పరిస్థితులు– తరుగుదలకు కేటాయింపులు వంటి వ్యయాలు ఉంటాయి. ఈ ఆదాయ, వ్యయాల మధ్య తేడానే మిగులు నిధులుగా వ్యవహరిస్తారు. ఈ మిగులు నిధులను కేంద్రానికి ఏటా బదిలీ చేస్తుంది. ఆర్‌బీఐ, ప్రభుత్వ రంగ బ్యాంకుల డివిడెండ్ల రూపంలో ఖజానాకు రూ.3.16 లక్షల కోట్లు సమకూరుతాయని బడ్జెట్‌లో ప్రభుత్వం అంచనా వేసింది.

## డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో రోల్ మోడల్ గా తెలంగాణ...

మొదటి పేజీ తరువాయి

ఏఐ, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ తదితర ఎమర్జింగ్ టెక్నాలజీస్ వల్ల ÷నాన్స్ రంగంలో సరికొత్త అవకాశాలు... అదే స్థాయిలో సైబర్ మోసాలు, డీప్‌ఫేక్స్, సైబర్ అరెస్ట్, క్రిఎ÷–టో ఫ్రాడ్స్ తదితర సవాళ్లు కూడా తెరపైకి వచ్చాయన్నారు. ఇలాంటి తరుణంలో సీఏలు కేవలం ÷నాన్షియల్ ఆడిటింగ్‌కే పరిమితం కాకుండా... 'సైబర్ అష్యూరెన్స్'కూ ప్రాధాన్యమివ్వాల్సిన అవసరముందన్నారు. మారుతున్న ట్రెండ్స్ కు స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్ పై దృష్టి సారించాలని సూచించారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఅండ్ఏజీ ఆనంద్ మోహన్ బజాజ్, సెర్ట్ ? ఇన్ జాయింట్ డైరెక్టర్ అభిషేక్ సోలంకి, ప్రిన్సిపల్ డైరెక్టర్ ఆఫ్ ఇన్ కం ట్యాక్స్ ఇన్వెస్టిగేషన్ రాజగోపాల్ శర్మ, సెబీ సీజీఎం సాహిల్ మాలిక్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీ హర్షవర్ధన్, ఆర్బీఐ సీజీఎం శైలజా రాణి జంపాల, ఎన్ ఎస్ ఈ సీఐఎస్వో రాజేష్ థాపర్, డేటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సీఈవో వినాయక్ గాడ్సే తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ విద్యార్థినికి కేటీఆర్ భరోసా

మొదటి పేజీ తరువాయి

'ఎక్స్' ద్వారా కేటీఆర్ ఈ విషయాన్ని తెలుసుకుని 2024 అక్టోబర్‌లో మొదటి ఏడాది ఫీజు చెల్లించారు. తాజాగా రెండో ఏడాదికి సంబంధించిన ఫీజు కోసం రూ.1.30లక్షల చెక్కును గౌరీకి ఆయన అందించారు. తమ కుమార్తె చదువుకు అండగా నిలిచిన కేటీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటామని గౌరి కుటుంబ సభ్యులు తెలిపారు.

## నీట్ పేపర్ లీకేజీలో దర్యాప్తు ముమ్మరం
## లాతూర్‌కు చెందిన డాక్టర్ అరెస్ట్

లీకైన నీట్ గెస్ పేపర్‌ను కొనుగోలు చేసిన ఒక డాక్టర్‌ను సీబీఐ అదుపులోకి తీసుకున్నది. ఆయన ఆసుపత్రిలో ప్రత్యేక క్లాసులు నిర్వహించి నీట్ గెస్ పేపర్ లీక్ చేయడంపై ప్రశ్నిస్తున్నది. మహారాష్ట్రలోని లాతూర్‌కు చెందిన పీడియాట్రిషియన్ డాక్టర్ మనోజ్ శిరూరేకు ఇప్పటికే అరెస్టయిన ఎన్టీఏ కమిటీలో సభ్యుడైన పూణెకు చెందిన ప్రొఫెసర్ పీవీ కులకర్ణి, ఆర్‌సీసీ క్లాసెస్ డైరెక్టర్ శివరాజ్ మోటెగావ్‌కర్‌తో పరిచయం ఉన్నది. ఈ నేపథ్యంలో తన మేనల్లుడు, మేనకోడలు కోసం నీట్ గెస్ పేపర్‌ను ఆయన కొనుగోలు చేసినట్లు సీబీఐ దర్యాప్తులో తేలింది. దీంతో గురువారం లాతూర్‌లో డాక్టర్ మనోజ్‌ను సీబీఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. పూణెలోని తమ కార్యాలయానికి తరలించి ప్రశ్నిస్తున్నారు. ఆ తర్వాత ఢిల్లీకి తీసుకెళ్లి ఆయన అరెస్ట్‌ను ప్రకటించనున్నారు. కాగా, నీట్ పరీక్షకు కొన్ని రోజుల ముందు డాక్టర్ మనోజ్‌కు చెందిన లాతూర్‌లోని ఆసుపత్రిలో పీవీ కులకర్ణి ప్రత్యేక తరగతులు నిర్వహించినట్లు సీబీఐ తెలిపింది. ఆర్‌సీసీ క్లాసెస్ డైరెక్టర్ శివరాజ్ కుమారుడు కూడా ఈ క్లాస్‌లకు హాజరైనట్లు పేర్కొంది. ఈ ఆసుపత్రిలోనే నీట్ గెస్ పేర్ లీకైనట్లు సీబీఐ నిర్ధారించింది. ఈ నేపథ్యంలో శివరాజ్ కుమారుడు, డాక్టర్ మనోజ్ మేనకోడలు, మేనల్లుడిని కూడా సీబీఐ అధికారులు విడివిడిగా ప్రశ్నించారు. మరోవైపు నీట్ పరీక్షకు ముందు కుమార్తె కోసం లీకైన ప్రశ్నాపత్రాన్ని రూ. 5 లక్షలకు కొనుగోలు చేసినట్లు భావురావు కదమ్‌పై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో నాందేడ్‌లోని ఆ నివాసంపై సీబీఐ రైడ్ చేసింది. సుమారు ఎనిమిది గంటల పాటు జరిగిన సోదాల్లో కీలక పత్రాలను సీబీఐ అధికారులు పరిశీలించారు. భావురావు కుటుంబ సభ్యులను కూడా ప్రశ్నించారు. తదుపరి విచారణ కోసం పుణెలోని తమ కార్యాలయానికి రావాలని భావురావు, ఆయన కుటుంబ సభ్యులను సీబీఐ ఆదేశించింది.అయితే మే 3న నీట్ ఎగ్జామ్‌ను నిర్వహించగా పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో మే 12న ఆ పరీక్షను ఎన్టీఏ రద్దు చేసింది. ఈ నేపథ్యంలో నీట్ పేపర్ లీక్‌లో పూణె, లాతూర్, నాందేడ్ వ్యక్తుల మధ్య సంబంధాలను సీబీఐ పరిశీలిస్తున్నది. నీట్ లీక్ పేపర్‌ను ఎంత మంది తల్లిదండ్రులు , ఎంతెంతకు కొనుగోలు చేశారు అన్నది దర్యాప్తు చేస్తున్నది.

## జనగామ జిల్లాలో విషాదం..
## ఆలయ కోనేరులో అర్చక తండ్రీకొడుకుల మృతదేహాలు!

మొదటి పేజీ తరువాయి

గ్రామంలోనీ శ్రీ లక్ష్మీ నరసింహ ఆలయంలోఉన్న కోనేటి గుండంలో నుంచి మృతదేమాలను వెలికి తీసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం.. ఆలయ ప్రధాన అర్చకులు వారాయేరు లక్ష్మీనరసింహ చార్యులు, కుమారుడు పవన్ కుమార్ చార్యుల ఆలయ గుండంలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను బయటికి తీయించారు. అర్చక తండ్రీ కొడుకుల మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆత్మహత్యకు గల కారణాలను తెలుసుకునేందుకు దర్యాప్తు ప్రారంభించారు. కుటుంబ సభ్యులను, సన్నిహితుల నుంచి సమాచారం సేకరిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ వ్యాపారం

మొదటి పేజీ తరువాయి

ఫార్మా సిటీని కొనసాగిస్తామని ఓ వైపు కోర్టుకు చెబుతూ.. రేవంత్ ప్రభుత్వం జిమ్మిక్కు చేస్తోందని విమర్శించారు. ఫార్మా సిటీ వస్తే దానికి అనుబంధంగా కనీస సౌకర్యాలు ఎడ్యుకేషన్, హౌసింగ్ రావాలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. 75శాతం ఫార్మా సిటీ ఉండి... మిగతా 25శాతం మిగతావి ఉండాలని అన్నారు. కానీ..75శాతం మిగతా వ్యాపారం చేసి.. కేవలం 25శాతమే ఫార్మా వచ్చేలా చేస్తున్నారని విమర్శించారు. ఇది చట్ట ప్రకారం చెల్లదన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో కాంగ్రెస్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని మాజీ మంత్రి ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని.. ఫార్మా సిటీని రీస్టోర్ చేస్తామని స్పష్టం చేశారు. 'ఇది నా మాట కాదు.. పార్లమెంట్ చట్టం. ఫార్మా సిటీ వస్తే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని మేము ప్రారంభించాం. మన దగ్గర నుంచి ఒక్క ఫార్మా కంపెనీ బయటికి వెళ్లొద్దని చేశాం. ఇప్పటికే రెండున్నరేళ్లు గడిచిపోయింది. లాస్ట్ వన్ ఇయర్ ఎలక్షన్ ఉంటుంది. రేవంత్ సర్కార్ ఏమీ చేయలేదు. భూములు పంచి పెడితే బ్యాక్ ఎండ్ ఏదో లబ్ధి పొందాలని ఎ÷–÷–లాన్ చేశారు. ఫార్మా సిటీ అభివృద్ధి చెందితే బీఆర్ఎస్‌కు పేరు వస్తుందని ఇలా చేశారు. ఉన్నది ఉన్నట్టుగా అక్కడ ఫార్మా సిటీనే వస్తుంది' అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

## మలేషియాలో 6న తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

మొదటి పేజీ తరువాయి

శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా కేసీఆర్ పేరును గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ లేని లోటు రెండున్నర ఏండ్లుగా కనిపిస్తుందని వెల్లడించారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయలేక పోతుందని, కేసీఆర్ ఇచ్చిన పథకాలనూ ఇవ్వలేక పోతుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోయామని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. అమెరికా దేశ చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో గతంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు డల్లాస్‌లో జరిగాయని వివరించారు. దేశంలో బీజేపీ పాలనలో చిన్న పిల్లలకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న పిల్లలపై అఘాయిత్యాలు చేస్తున్న నిందితులను పట్టుకునే శక్తి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ఆరోపించారు. ఖరీఫ్ సీజన్ త్వరలో ప్రారంభమవుతుందని, రైతులకు విత్తనాలు ,ఎరువులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని అన్నారు. రేవంత్ రెడ్డి పాత గురువు, చీకటి గురువు చెప్పినట్లు రైతులను వ్యవసాయానికి దూరం చేస్తున్నారని మండిపడ్డారు .రైతాంగాన్ని ముంచి వ్యవసాయ సబ్సిడీలు దోచుకోవాలనే ఆలోచన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదని అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఏం జరిగిన ట్వీట్ చేసే రాహుల్ గాంధీ తెలంగాణలో మైనర్ బాలిక ఘటన పై ఎందుకు ట్వీట్ చేయ లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ ప్రజలకు , మహిళలకు శ్రీరామ రక్ష అని అన్నారు .ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సెల్ ప్రెసిడెంట్ మహేష్ బిగాల, మైటా ప్రెసిడెంట్ తిరుపతి,ఉమెన్స్ వింగ్ సుప్రియ, బీఆర్ఎస్ మలేసియా ప్రెసిడెంట్ చిట్టీ బాబు, శివ, రాష్ట్ర నాయకులు నరసింహ రెడ్డి, నంద్యాల దయాకర్ రెడ్డి, ధర్మేందర్ రెడ్డి, పడాల సతీష్, రవి యాదవ్ పాల్గొన్నారు.

## తెలంగాణ విద్యా రంగంలో సంచలనం

మొదటి పేజీ తరువాయి

అయితే, తన పదవికి నాలుగు నెలల ముందుగానే రాజీనామా లేఖను ప్రభుత్వానికి సమర్పించడం రాష్ట్ర రాజకీయ, విద్యా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ విద్యా రంగంపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించిన అనంతరం ఆకునూరి మురళి ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. విద్యా సంస్కరణల నివేదిక పూర్తి కావడంతో తన బాధ్యత ముగిసిందని పేర్కొంటూ, తన రాజీనామా లేఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమర్పించారు. విద్యా సంస్కరణల కోసం ఏర్పాటు చేసిన తొలి విద్యా కమిషన్ చైర్మనే ఇలా అర్ధాంతరంగా తప్పుకోవడంతో, రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానాలు, నూతన విద్యా చట్టాల రూపకల్పన ఏ మలుపు తిరుగుతుందనేది ఆసక్తికరంగా మారింది.ఇంకా నాలుగు నెలల పదవీ కాలం మిగిలి ఉండగానే ఆయన ఈ పదవి నుంచి తప్పుకోవడం గమనార్హం. ఈ సందర్భంగా తనకు అవకాశం కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ.. తన రాజీనామా విషయమై సీఎం కార్యదర్శికి కూడా ముందస్తు సమాచారం పంపారు. ఆకునూరి మురళి నేతృత్వంలోని విద్యా కమిషన్ ఇటీవల ప్రభుత్వానికి సమర్పించిన కొన్ని సిఫార్సులు తీవ్ర వివాదానికి దారితీశాయి. ముఖ్యంగా రాష్ట్రంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది వేతనాలు మార్కెట్ ప్రమాణాల కంటే చాలా ఎక్కువగా ఉన్నాయని, వాటిని సమీక్షించి 'హేతుబద్ధీకరించాలని' కమిషన్ చేసిన వ్యాఖ్యలపై ఉపాధ్యాయ సంఘాలు భగ్గుమన్నాయి. దీనికి తోడు ఇంటర్మీడియట్ బోర్డును రద్దు చేసి, ఇంటర్ విద్యను కూడా పాఠశాల విద్యలోనే విలీనం చేయాలనే ఆలోచనలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ సిఫార్సులపై ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలతో పాటు ఉపాధ్యాయ సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టాయి. ఏసీ రూమ్‌లలో కూర్చుని క్షేత్రస్థాయి పరిస్థితులు తెలియకుండా ఇలాంటి నివేదికలు ఇచ్చారంటూ ప్రతిపక్ష నేతలు కమిషన్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ బడులను కార్పొరేట్ స్థాయికి ధీటుగా మార్చాలనే పట్టుదలతో ఉండే ఆకునూరి మురళి.. గతంలో ఏపీ విద్యాశాఖలోనూ కీలక బాధ్యతలు నిర్వహించారు. అయితే తెలంగాణ విద్యా కమిషన్ సిఫార్సుల చుట్టూ ముసిరిన రాజకీయ జగడం, ఉపాధ్యాయ లోకం నుంచి వచ్చిన తీవ్ర వ్యతిరేకత, అంతర్గత ఒత్తిళ్ల వల్లే ఆయన ఈ పదవి నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శనివారం మే 23, 2026

# మానవ జీవితం సర్వోన్నతమైనది..

- సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం
- హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ ఏ.ఎస్ శ్రీనివాస్



**కరపత్రం ప్రతినిధి –హైదరాబాద్:** బహిరంగ ప్రదేశాలలో వీధి కుక్కల బెడద మనుషుల ప్రాణాలకు ముప్పుగా పరిణమించిన సందర్భంగా ఉదాసీనంగా ఉండడం రాజ్యానికి సాధ్యం కాదని మంగళవారం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ స్వాగతిస్తుందని ఆ సంస్థ జాతీయ కార్యదర్శి డాక్టర్ ఏ.యస్.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారంనాడు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ మనిషి ప్రాణమా? శునకాల ప్రాణమా? ఏది ప్రధానం అనే సమస్య తల ఎత్తినప్పుడు మానవ జీవితం సర్వోన్నతమైనదని జీవించే హక్కును పూచి పడుతున్న రాజ్యాంగంలోని 21వ అధికరణం ఈ విషయంలో వర్తిస్తుందని ముగ్గురు సభ్యుల ధర్మాసనం తేల్చి చెప్పడం స్వాగతించదగ్గ అంశం అని అన్నారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల తరువాత జంతు జనన నియంత్రణ (ఏ బి సి ) నిబంధనలు సవ్యంగా అమలు అయితే ఈ సమస్య ఉత్పన్నమయ్యేది కాదు అని కానీ ప్రభుత్వాలు మునిసిపాలిటీలు ఇతర స్థానిక సంస్థలు నిర్లక్ష్యంగా నిరాశక్తంగా ఉండిపోయాయని దాని పర్యవసానమే తాజా తీర్పు అని గ్రామాలు పట్టణాలు నగరాలు అన్న తేడా లేకుండా జనవాసాలన్నిట శునకాలు తారసపడతాయని విద్యాసంస్థలు ఆసుపత్రులు, క్రీడా మైదానాలు, విమానశ్రయాలు రైల్వేస్టేషన్లో బస్టాండ్లు మతపరమైన ప్రదేశాలు పర్యాటక కేంద్రాలు ఒకటేమిటి ఎక్కడకు వెల్లిన వీధి కుక్కల బెడద తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపిల్లలను, ఆడుకుంటున్న వారిని అన్యాయంగా ఒకేసారి పది పదిహేను కుక్కలు మీద పడి కరిస్తే ఆ చిన్నారి ప్రాణం తట్టుకుంటుందా అని అన్నారు. అలా ఎంతోమంది భాగ్యనగరంలో అసువులు బాసారని, ఎంతోమంది మాతృమూర్తులకు కడుపు కోత మిగిల్చిన వీధి కుక్కలను నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఎక్కడికి వెల్లినా వీధి కుక్కల బెడద తప్పడం లేదని అవి సవ్యంగానే ఉన్నాయా ప్రమాదకరమైన జబ్బులతో ఉన్నాయా అని ఆరా తీసేవారు ఎక్కడ కనబడరని అలాగని వాటిని బంధించి అత్యంత క్రూరంగా చంపడం కూడా పరిష్కారం కాదని అనుకోని దురదృష్టకర సంఘటన జరిగినప్పుడు మునిసిపల్ సిబ్బంది కుక్కల వేట మొదలుపెట్టడం సద్దుమణిగాక ఊరుకోవడం రివాజుగా మారిందని మునిసిపల్ సిబ్బంది చర్యలు తీసుకున్నప్పుడు ఎవరైనా వాటిని విష ఆహారంతో చంపినప్పుడు జంతు ప్రేమికులు రంగ ప్రవేశం చేసి కేసులు పెడతారని ఎల్లకాలం ఇది ఇలా కొనసాగుతూనే పోవడం సరికాదని ఎక్కడో ఒకచోట అడ్డుకట్టపడి తీరాలనే అన్నారు. కుక్క కాటు వల్ల సామాన్యులకు ప్రభుత్వాలకు కూడా ఆర్థిక భారం తప్పడం లేదని బాధితులకు ఇచ్చే పి ఈ పి వ్యాక్సిన్లు ఇంజక్షన్లు ప్రభుత్వాలు వందల కోట్లు ఖర్చు చేస్తున్నాయని అయినా వీటి లభ్యత సరిగా ఉండటం లేదని బాధితుల్లో అత్యధికలు రెక్కాడితే కానీ డొక్కాడని సాధారణ జనం చిన్నాచితక వ్యాపారాల కోసము ఉపాధి కోసం వెళ్లేవారు చెత్త ఏరుకొని జీవించేవారు వీరంతా పనులు మానుకొని ఆసుపత్రిల చుట్టూ తిరగాల్సి వస్తుందని అన్నారు. పాశ్చత్య దేశాలలో వీధి కుక్కలను నియంత్రించి వాటి బెడద లేకుండా చేయగలిగినప్పుడు మన దేశంలో ఎందుకు సాధ్యపడదు? అని ప్రశ్నించారు. ఏబీసీ నిబంధనలు పాటించని ప్రభుత్వ విభాగాలను జంతు ప్రేమికులు ఎవ్వరు నిలదీయరు. అది తమ బాధ్యతగా భావించరు. సమస్య ఉగ్రరూపం దాల్చిన తర్వాత చర్యలు మొదలు పెడితే మాత్రం ఆందోళనకు దిగుతారని వీధి కుక్కలని జనవాసాల నుంచి షెల్టర్లకు తరలించాలని నిరుడు ఆగస్టులో సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఆదేశాలు ఇచ్చినప్పుడు నిరసనలు పెరిగాయని రాజ్యాంగంలోని 51 ఏ(జి) అధికరణం మూగజీవాల పట్ల కారుణ్యంతో మెలగాలని చెబుతుందని దాన్ని పాటించాల్సిందే కానీ మనుషుల ప్రాణాలకు ముప్పు కలిగితే పట్టనట్లు ఉండకూడదని సర్వోన్నత న్యాయస్థానం తాజా తీర్పు ప్రభుత్వ కర్తవ్యాన్ని గుర్తు చేయడమే కాక అవి విఫలమైన పక్షంలో ఎలాంటి చర్యలు ఉండాలో సూచించిందని అందుకే ఇది ఆహ్వానించదగ్గ తీర్పు అని శ్రీనివాస్ అన్నారు.

## నర్సాపూర్ మండలంలో పలు రైస్ మిల్లులను వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

- ఆర్డీవో ఎమ్మార్వోలతో కలిసి రైస్ మిల్లు ధాన్యం కొనుగోలు కేంద్ర లను పరిశీలన
- వరిధాన్యం సేకరణ గోదాముల వినియోగం తదితర అంశాలపై చర్చించారు






**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట మే 22** మెదక్ జిల్లా నర్సాపూర్ ఆర్డీవోఎమ్మార్వోలతో కలిసి పలు రైస్ మిల్లులను వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి ధాన్యం సేకరణ, గోదాముల వినియోగం,తదితర అంశాలపై చర్చించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగుతుందని, చివరి గింజ వరకు కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రైతులకు క్షేత్ర స్థాయిలో భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రోజువారీగా సేకరణలో పురోగతి పెంచడంపై దృష్టి సాదించాలని,అవంచ,రెడ్డిపల్లి వద్ద ఉన్న గోదాములను వినియోగంలోకి తీసుకువచ్చి, ధాన్యం నిల్వ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతిపక్ష నాయకులు రైతులను తప్పుదోవ పట్టించేలా అసత్య ప్రచారాలు చేస్తున్నారని, రైతులు అలాంటి ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందని, రైతు కుటుంబాల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో అధికారులు, రెడ్డిపల్లి సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్,కాజీపేట సర్పంచ్ యాదగిరి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కిషన్, నిరంజన్ గౌడ్, నాయకులు నాయకులు,కార్యకర్తలు పల్లు గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెళ్లిరోజును సేవా దినంగా మార్చిన శంకర్--స్వరూప దంపతులు.. 250 మంది ఉపాధి హామీ కూలీలకు సల్ల ప్యాకెట్ల పంపిణీ





**కరపత్రం ప్రతినిధి, వీణవంక మే 22** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో సామాజిక సేవకు ప్రాధాన్యం ఇస్తూ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వేసవి కాలంలో ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న కూలీలకు ఉపశమనం కలిగించే ఉద్దేశంతో నల్లవెల్లి శంకర్--స్వరూప దంపతులు తమ 30వ వివాహ వార్షికోత్సవాన్ని సేవా కార్యక్రమంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనుల వద్ద పనిచేస్తున్న సుమారు 250 మంది కూలీలకు సల్ల ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్లారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి సుంకరి శ్రీనివాసరావు తన చేతుల మీదుగా కూలీలకు సల్ల ప్యాకెట్లను అందజేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక రోజులను వ్యక్తిగత వేడుకలకే పరిమితం చేయకుండా సమాజ సేవకు వినియోగించడం అభినందనీయమన్నారు. నల్లవెల్లి శంకర్--స్వరూప దంపతులు తమ పెళ్లి రోజు సందర్భంగా ఉపాధి హామీ కూలీలను గుర్తించి వారికి సహాయం చేయడం ఆదర్శప్రాయమని కొనియాడారు. అలాగే గ్రామంలో సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ ప్రజల్లో సామాజిక చైతన్యం తీసుకువస్తున్న అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గోనెల సమ్మన్న ముదిరాజ్ సేవలను ప్రశంసించారు. గ్రామ ప్రజలకు అవసరమైన సమయంలో గ్రామ పంచాయతీ తరఫున తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, 9వ వార్డు సభ్యులు గంధం ప్రశాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ మోరె మహేష్, అమ్మ ఫౌండేషన్ సభ్యులు గుమ్మడి సంపత్, రాయణవేణి సంపత్, పూదరి సమ్మయ్య, గోనెల పెద్ద సమ్మయ్య, గోనెల నర్సయ్య, కర్రె మల్లికార్జున్, గోనెల నడిపి సమ్మయ్య, పూదరి హరీష్, దూలం గోపి, దూలం కనుకయ్య, రాయణవేణి కనుకయ్యతో పాటు ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ సర్కిల్-16లో ఎస్ఐఆర్ కార్యక్రమంపై అఖిలపక్ష సమావేశం నిర్వహించిన డిప్యూటీ కమిషనర్ వి. సమ్మయ్య

**మహేశ్వరం: బడంగ్పేట్. మే 22 / కరపత్రం ప్రతినిధి** బడంగ్‌పేట్ సర్కిల్-16 కార్యాలయంలో జూన్ 15 నుండి ప్రారంభం కానున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు డిప్యూటీ కమిషనర్ శ్రీ వి. సమ్మయ్య అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో స్థానిక రాజకీయ నాయకులు, వివిధ పార్టీల ప్రతినిధులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ, ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన భాగమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు కావడం, తప్పులను సరిదిద్దడం, చిరునామా మార్పులు మరియు కొత్త చేర్పులను సమయానికి పూర్తి చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వివరించారు.
ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంలో రాజకీయ పార్టీల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. తమ తమ ప్రాంతాల్లో ప్రజలకు ఎస్ఐఆర్ కార్యక్రమంపై స్పష్టమైన సమాచారం అందించి, సర్వే సిబ్బందికి పూర్తి సహకారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రజలు తమ వివరాలను సక్రమంగా అందించి, ఓటరు జాబితా తయారీ ప్రక్రియలో చురుకుగా భాగస్వాములు కావాలని సూచించారు.
సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల నాయకులు కార్యక్రమానికి సంబంధించిన పలు సూచనలు చేయడంతో పాటు, ఎస్ఐఆర్ కార్యక్రమం విజయవంతం కావడానికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.
ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఖచ్చితమైన ఓటరు జాబితా అత్యంత అవసరమని, అందుకు ప్రతి పౌరుడు, అదేవిధంగా రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా సహకరించాలని డిప్యూటీ కమిషనర్ శ్రీ వి. సమ్మయ్య పిలుపునిచ్చారు.

## దళిత జాతి అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ -- అధికారిక జయంతి వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే 22** జమ్మికుంట: తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్, కమిషనర్ జి మల్లికార్జున స్వామి పాల్గొని భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.




ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ దళిత సమాజ అభ్యున్నతి, విద్యాభివృద్ధి, సామాజిక సమానత్వం కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని కొనియాడారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు విద్య, చైతన్యం సామాజిక గుర్తింపు కల్పించడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.
దళిత వైతాళికుడిగా గుర్తింపు పొందిన భాగ్యరెడ్డి వర్మ 1888 మే 22న జన్మించి తన జీవితాన్ని సామాజిక సేవకు అంకితం చేశారని తెలిపారు. హైదరాబాద్ సంస్థానంలో 1906 నుండి 1933 వరకు దళిత బాలికల విద్యాభివృద్ధి కోసం 26 పాఠశాలలను స్థాపించి, విద్య ద్వారా సామాజిక మార్పుకు బాటలు వేసిన గొప్ప సంఘసంస్కర్త అని పేర్కొన్నారు.
అలాగే ఆయన స్థాపించిన జగన్మిత్ర మండలి, మన్యసంఘం, సంఘసంస్కార నాటక మండలి, అహింసా సమాజం వంటి సంస్థలు సమాజంలో చైతన్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాయని తెలిపారు. సామాజిక అసమానతలను తొలగించేందుకు ఆయన చేసిన కృషి నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు.
మహనీయుల జయంతులను కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా, వారి ఆశయాలను జీవితంలో ఆచరించాల్సిన అవసరం ఉందని మున్సిపల్ చైర్మన్ పేర్కొన్నారు. ముఖ్యంగా యువత భాగ్యరెడ్డి వర్మ వంటి మహనీయుల జీవిత చరిత్రలను అధ్యయనం చేసి, వారి ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా కమిషనర్ జి మల్లికార్జున స్వామి మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, విద్య మరియు సామాజిక న్యాయం కోసం మహనీయులు చేసిన సేవలను గుర్తు చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొలుగురి సురేష్, కూతడి తిరుపతి, శీలం శ్రీనివాస్, చందా రాజు, మాచర్ల రాజు, మంద రాధా, టి చందన శంకర్, మేనేజర్ జి రాజిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వాణి, శ్రీనివాస్, ఆర్ఐ భాస్కర్, వార్డ్ అధికారులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## నీచ రాజకీయాలు జగన్‌కు అలవాటే తండ్రి శవం ఉండానే సిఎం కోసం పైరవీ

- ఐదేళ్ల పాలనలో ఎపిని భ్రష్టు పట్టించిన ఘనుడు
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శలు

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజకీయ లబ్ది కోసం ఎంతటి నీచానికైనా దిగుతారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సొంత తండ్రి మరణాన్ని సైతం రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం జగన్‌కే చెల్లిందని, ఆయన వైఖరి అత్యంత బాధాకరమని విమర్శించారు. అమరావతిలో మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. జగన్ గత ఐదేళ్ల పాలనపై, ఆయన రాజకీయ శైలిపై నిప్పులు చెరిగారు.
తండ్రి చావును కూడా రాజకీయ ప్రయోజనాలకు జగన్ వాడుకోవటం బాధాకరం. 5ఏళు సీఎంగా ఉండి తండ్రి, బాబాయ్ హత్యపై అనుమానాలు ఎందుకు నివృత్తి చేయలేదు. అధికాకంలో ఉన్నప్పుడు అహంకారంతో వ్యవహరించి, ఇప్పుడు అధికారం పోయేసరికి ప్రజల్లో సానుభూతి కోసం 'బీద ఏడుపులు' ఏడవడం జగన్‌కే చెల్లిందన్నారు. ప్రజల్లో సానుభూతి పొందే ఆలోచనలు విరమించుకుని, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యమైతే జగన్ కే మంచిది. జగన్ పరిపాలన, అరాచకాలను అసహ్యించుకునే.. 2024 ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పారు. చంద్రబాబు నిర్ణయాలు నేటి తరంతో పాటు భవిష్యత్తు తరాలకూ ఉపయోగపడేలా ఉంటాయి. మూడు రాజధానులంటూ ప్రజల్లో తిరస్కరణకు గురయ్యారు.. ఇప్పుడు అమరావతి అభివృద్ధి చూసి ఓర్వలేక మావిగన్ అంటూ వితండవాదం చేస్తున్నారు. రాష్ట్రానికి, రాష్ట్రప్రజలకూ నష్టం చేసే నిలకడలేని జగన్ మాటలను ఎవరూ విశ్వసించరని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అమరావతి నిర్మాణంతో జగన్ తట్టుకోలేక పోతున్నారని మండిపడ్డారు.

## ఎవరెస్ట్ పర్వాతారోహణలో విషాదం కిందకు వస్తున్న క్రమంలో ఇద్దరు భారతీయుల మృతి

ఎవరెస్ట్ పర్వత శిఖరంపై విషాదం చోటుసేసుకుంది. పర్వతారోహణ ముగించుకుని కిందకు దిగివస్తుండగా ఇద్దరు భారతీయులు ప్రాణాలు కోల్పోయినట్టు నేపాల్ అధికారులు ప్రకటించారు. మృతులను అరుణ్‌కుమార్ తివారీ, సందీప్ అరేగా గుర్తించారు. ఎవరెస్ట్ శిఖరం దిగుతుండగా సందీప్ అరే తీవ్రంగా అలసిపోయారని, ఆయనను కాపాడేందుకు గైడ్స్ ప్రయత్నించినప్పటికీ ప్రాణాలను కాపాడలేకపోయారని ఎక్స్‌పెడిషన్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ నేపాల్ సెక్రటరీ జనరల్ రిషి భండారి తెలిపారు. గురువారం సాయంత్రం 5.30 గంటల సమయంలోనే మరో పర్యతారోకుడు అరుణ్ తివారీ కూడా ఎవరెస్ట్ నుంచి కిందకు దిగుతూ హిల్లరీ స్టెప్ వద్ద తీవ్రంగా అలసిపోవడంతో నలుగురు గైడ్స్ ఆయనకు సాయం చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని చెప్పారు. క్యాంప్-2 వద్ద ఆయన కన్నుమూసినట్టు వివరించారు. ఎవరెస్ట్ శిఖరాన్ని గత బుధవారంనాడు విజయవంతంగా 274 మంది అధిరోహించారు. ఒకేరోజు అత్యధిక సంఖ్యలో ఎవరెస్ట్ అధిరోహించిన బృందంగా కూడా వీరు రికార్డు నెలకొల్పారు. ఇందులో సందీప్ అరే కూడా అన్నారు. అయితే పర్వతం నుంచి కిందకు దిగుతుండగా సందీప్ అరే మృతిచెందగా, గురవారంనాడు మరో బృందం ఎవరెస్ట్ శిఖరం చేరుకుంది. అందులో అరుణ్ తివారీ ఉన్నారు. పర్వతం దిగివస్తుండగా ఆయన మృతి చెందారు

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శనివారం మే 23, 2026

# కౌంటర్ సేవలు లేక ఖాతాదారులకు ఇబ్బందులు




**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్, మే 22**

ఎస్బిఐ రామంతాపూర్ శాఖలో ఖాతాదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ?10,000 నగదు జమ చేయడానికి వచ్చిన ఓ ఖాతాదారునికి కౌంటర్‌లో నగదు స్వీకరించకుండా, ఏటీఎం/సి డి ఎం ద్వారా డిపాజిట్ చేయాలని సిబ్బంది సూచించినట్లు జర్నలిస్టు గజానన్ బిడ్కర్ తెలిపారు. నగదు జమపై అమలులో ఉన్న చార్జీలు, బ్యాంకు విధానాలపై స్పష్టమైన సమాచారం అందించకపోవడంతో ఖాతాదారులు అయోమయానికి గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధులు, సాంకేతిక పరిజ్ఞానం లేని వినియోగదారులు ఏటీఎం యంత్రాల వినియోగంలో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకులో సరైన కౌంటర్ సేవలు అందుబాటులో ఉంచి, ఖాతాదారులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని స్థానికులు, వినియోగదారులు అధికారులను కోరుతున్నారు.

# ఇంటింటి సర్వే బీసీల భవిష్యత్తుకు బలమైన ముందడుగు

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం

**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్, మే 22**



కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వేలో బీసీలందరూ పాల్గొని బీసీల భవిష్యత్తుకు బలమైన ముందడుగు వేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం పిలుపునిచ్చారు. ఇంటింటికి వచ్చే సర్వే బృందాలకు ప్రతి ఒక్కరూ సహకరించి జనగణనలో పాల్గొనాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. సిబ్బంది అడిగే ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పి కుటుంబ సభ్యుల వివరాలు ఖచ్చితంగా నమోదు చేయించాలని సూచించారు. బీసీగా గర్వపడుతూ బీసీగా పేర్లు నమోదు చేయించుకోవాలని ఆయన అన్నారు. బీసీ జనసంఖ్య తెలిస్తేనే బీసీల హక్కులు దక్కుతాయని, అందువల్ల గణాంకాలే బీసీలకు విద్య, ద్యోగ, ఉపాధి, రిజర్వేషన్, సంక్షేమానికి పునాది అవుతాయని అన్నారు. సర్వేలో పాల్గొని బీసీల హక్కులను బలపర్చాలని ఆయన పిలుపునిచ్చారు.

# జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పూజలు

**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్, మే 22**



జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లికి కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ కల్చరల్ కన్వీనర్ పి.వెంకటేశ్వర్ ముదిరాజ్ నేతృత్వంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి గుడికి తరలివెళ్లి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు సురేందర్ రెడ్డి, ఇ.శ్రీనివాస్ రాజ్, పి.వెంకటేశ్వర్ ముదిరాజ్, ఓబీసీ నిజాంపేట అధ్యక్షుడు నాగరాజు. సుభాషిణి, సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలకు అహ్వానించిన కేంద్రమంత్రి కిషన్రెడ్డికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# చేయూత పెన్షనర్ల 'ముఖ గుర్తింపు" నమోదు కోసం - 62వ డివిజన్ ప్రజలకు కార్పొరేటర్ విజ్ఞప్తి



**కరపత్రం ప్రతినిధి కాజీపేట, మే 22**

కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చేయూత పెన్షన్లు పొందుతున్న లబ్ధిదారుల 'ముఖ గుర్తింపు" నమోదు ప్రక్రియను నేడు(శనివారం) ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిర్వహించనున్నట్లు 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ తెలిపారు. ప్రభుత్వ అధికారులు కాజీపేటలోని విష్ణుపురి వాటర్ ట్యాంక్ వద్దకు చేరుకుని ప్రత్యేక యాప్ ద్వారా పెన్షనర్ల ఫోటో నమోదు ప్రక్రియ చేపడతారని పేర్కొన్నారు. అందువల్ల చేయూత పెన్షన్ పొందుతున్న ప్రతి లబ్ధిదారుడు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు వెంట తీసుకుని నిర్ణీత సమయంలో హాజరై నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. అలాగే 62వ డివిజన్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక మిత్రులు తమ పరిధిలోని పెన్షన్ లబ్ధిదారులకు సమాచారం చేరవేసి, నమోదు ప్రక్రియ విజయవంతం అయ్యేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**ముఖ్య గమనిక:**

సిగ్నల్, కమ్యూనికేషన్ సమస్యల కారణంగా ముందుగా ప్రకటించిన కమ్యూనిటీ హాల్ స్థానంలో కాకుండా, ఇప్పుడు విష్ణుపురి వాటర్ ట్యాంక్ వద్ద కార్యక్రమం నిర్వహించబడుతుందని పెన్షనర్లు గమనించగలరని కోరారు.

# ప్రజల ఆరోగ్యం, పర్యావరణ రక్షణే ప్రధాన లక్ష్యం

- జవహర్‌నగర్ డంప్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు
- మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్

**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, మే 21**

జవహర్‌నగర్ డంప్ యార్డ్ కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న కాలుష్య సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు అన్ని స్థాయిల్లో చర్యలు చేపడుతున్నామని, ప్రజల ప్రాణాలు, భూగర్భ జలాలు, పర్యావరణ సమతుల్యతను కాపాడటం ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొంటూ, ఆధునిక సాంకేతిక విధానాలతో డంప్ యార్డ్ సమస్యను పూర్తిగా పరిష్కరించే దిశగా ముందుకు సాగుతున్నామని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తెలిపారు. శుక్రవారం జవహర్‌నగర్ డంప్ యార్డ్ సమస్యపై అఖిలపక్ష నాయకులు, ప్రభుత్వ అధికారులు, రాంకీ సంస్థ ప్రతినిధులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించిన పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. ప్రపంచ చరిత్రలోనే పదివేల మెట్రిక్ టన్నుల చెత్తను ఒకేచోట పోగు చేసే విధానం ఎక్కడా లేదన్నారు. చెత్తను పూర్తిగా పునర్వినియోగం చేస్తామని ప్రభుత్వంతో రాంకీ సంస్థ చేసుకున్న ఒప్పందం అమలు కావడం లేదని ఆరోపించారు.

డంప్ యార్డ్ ప్రభావంతో నలభై కిలోమీటర్ల పరిధిలో ఉన్న చెరువులు నాశనమయ్యాయని, భూగర్భ జలాలు విషతుల్యంగా మారాయని తెలిపారు. గాలి, నీరు, శబ్ద కాలుష్యాలతో లక్షలాది మంది ప్రజల ఆరోగ్యం



దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. గర్భిణులకు గర్భస్రావాలు జరుగుతున్నాయని, పశుసంపద నష్టపోతుందని, వాతావరణ సమతుల్యత పూర్తిగా దెబ్బతిన్నదని పేర్కొన్నారు.

కాలుష్యం ఉండదని, జీరో డిశ్చార్జ్ విధానం అమలు చేస్తామని ఇచ్చిన హామీలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతం మనుషులు నివసించలేని పరిస్థితికి చేరుకుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సమస్యపై ముఖ్యమంత్రిని ఇప్పటికే కలిసి చర్చించినట్లు తెలిపారు. జవహర్‌నగర్ సమస్యపై సంపూర్ణ అవగాహన ఉన్న ముఖ్యమంత్రి ఇప్పుడు పరిష్కారం చూపే స్థాయిలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాల్లో అమలవుతున్న ఆధునిక సాంకేతిక విధానాలను పరిశీలించి, ఈ ప్రాంత ప్రజలకు శాశ్వత విముక్తి కల్పించే దిశగా చర్యలు చేపడతామని తెలిపారు.

అఖిలపక్ష నాయకుల సూచనల మేరకు రాంకీ సంస్థ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో వరుస సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డితో కలిసి డంప్ యార్డ్ పరిస్థితిని పరిశీలించి, మూడు రోజుల్లో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు.

నివేదిక వచ్చిన అనంతరం ముఖ్యమంత్రితో సమావేశమై శాశ్వత పరిష్కారంపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఒకేచోట చెత్తను పోగు చేయకుండా, పలు ప్రాంతాల్లో శాస్త్రీయ విధానాలతో నిర్వహణ చేపట్టి కాలుష్యాన్ని తగ్గించే ప్రయత్నం జరుగుతోందన్నారు.

రాజకీయాలకు అతీతంగా ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం కట్టుబడి పనిచేస్తామని స్పష్టం చేశారు. జవహర్‌నగర్ డంప్ యార్డ్‌కు వ్యతిరేకంగా ఎన్నో సంవత్సరాలుగా పోరాటం కొనసాగుతోందని, అనేక కేసులు ఎదుర్కొన్నప్పటికీ వెనక్కి తగ్గలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతోనైనా సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకొస్తామని తెలిపారు.

ప్రతిరోజూ వచ్చే చెత్తలో సగం కూడా పునర్వినియోగం చేయకపోవడంతో చెత్త పేరుకుపోతుందని, దాని నుంచి విడుదలయ్యే కలుషిత ద్రవాలతో భూగర్భ జలాలు మరింత ప్రమాదకరంగా మారుతున్నాయని అన్నారు. ప్రజా సంఘాలు పోరాటాలు చేస్తున్నప్పటికీ తప్పుడు నివేదికలతో సమస్యను దాచిపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, ఐఎంసీ చైర్మన్ బొమ్మల్లపెల్లి నరసింహ, జవహర్‌నగర్ మేయర్ మేకల కావ్య, శాంతి కోటేశ్ గౌడ్, బుద్ధి శ్రీనివాస్, విక్రమ్ రెడ్డి, ఏనుగు సుదర్శన్ రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కార్మికుల వేతనాల పెంపులో పారదర్శకత లేదు

- పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా పెంపు లేదు
- 3 లక్షలుకు పైగా ఉన్న స్కీమ్ వర్కర్లు ను ఏ కేటగిరిలోకి తీసుకొస్తారో స్పష్టత లేదు
- దాస్యం వినయ్ భాస్కర్

**కరపత్రం ప్రతినిధి బ్యూరో, మే 22**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన వేతనాల పెంపు లో శాస్త్రీయత లేదని పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెరగలేదని దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. కార్మికులు- కార్మిక సంఘాలు చేసిన డిమాండ్లను పట్టించుకోకుండా వేతన పెంపుదల కోసం క్యాబినెట్ సబ్ కమిటీ వేశామని దేశానికి ఆదర్శంగా ఉండేలా శాస్త్రీయ పద్ధతిలో కనీస వేతనాల పెంపుదల చేస్తామని సీఎం ప్రకటించి ఆచరణలో చిత్తశుద్ధి లోపించిందని అన్నారు. కనీస వేతనాల పెంపుదల సందర్భంగా కరువు భత్యం గురించి ప్రస్తావించకపోవడం దారుణమని పెరిగిన వేతనాలు నాలుగు కేటగిరీలలో అన్ స్కిల్డ్ వర్కర్లకు 16000/-, సెమీస్కిల్ వర్కర్లకు 17000/-, స్కిల్ వర్కర్లకు 18500/-, హై స్కిల్డ్ వర్కర్లకు 20000/- పెంచినట్లు సీఎం ప్రకటించారు. ఇందులో ఒక్క అన్ స్కిల్డ్ వర్కర్ల తప్ప మిగతా వారికి బేసిక్ కరువు బత్యం కలుపుకొని ఇప్పటికే వస్తున్న జీతానికి, పెరిగిన దానికి పెద్ద తేడా లేదని తెలిపారు కాంట్రాక్టు లేబర్ జీవో 11 ప్రకారం ఇప్పటికే రాష్ట్రంలో కార్మికులకు 13098 నుంచి 23,683 వరకు వేతనాలు పొందుతున్నారని దీన్ని బట్టి చూస్తే ప్రభుత్వం పెంచింది పెద్దగా ఏమీ లేదని విమర్శించారు జీవో నాలుగులో స్కిల్డ్ కార్మికునికి 19572 ఉండగా సీఎం ప్రకటించిన వేతనం 18,500 మాత్రమేనని, గతంతో పోలిస్తే 1072 రూపాయల తగ్గిందని తెలిపారు. బి ఆర్ ఎస్ అధికారంలో ఉండగా కనీస వేతనాల సలహా మండలి బోర్డు అన్ స్కిల్డ్ కార్మికుడికి కనీస వేతనం 18009 రూపాయలు కరువుభాత్యాన్ని ఒక్కొక్క పాయింట్ కు 12 రూపాయలు సిఫార్సు చేశారని గుర్తు చేశారు దీనితోపాటు 2021 జూన్ 25న బిఆర్ఎస్ ప్రభుత్వం 5 జీవోలను జారీ చేసిందని వాటికి కాంగ్రెస్ ప్రభుత్వం గెజిట్ కూడా విడుదల చేయలేదని పేర్కొన్నారు గత కెసిఆర్ గారి ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు పెంచిన వేతనం రూ. 14600/ నుండి 22000/గా ఉందిలి ఇప్పుడు వేతనాల పెంపు విషయంలో ఏప్రమాణికాన్ని కూడా పరిగణంలోకి తీసుకోలేదని విమర్శించారు. కార్మిక సంఘాలు కనీస వేతన సలహా మండలి బోర్డ్ సిఫార్సులను కూడా పరిగణంలోకి తీసుకోకుండా మంత్రివర్గ ఉప సంఘం పేరిట కనీస వేతనాలు ప్రకటించడం ఏంటని ప్రశ్నించారు. 1948 కనీస వేతనాలు చట్టం ప్రకారం పెరిగిన ధరలకు అనుగుణంగా డాక్టర్ అట్రాయి ఫార్ములా ప్రకారం శాస్త్రీయంగా లెక్కగడితే కనీస వేతనం నెలకు 32,000 ఇవ్వాలని దేశ అత్యున్నత న్యాయస్థానం ఒక వైపు చెబుతున్న దేశంలో ఉన్న కార్మిక సంఘాలు కనీస వేతనం 26,000 అయినా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి పెడచెవిన పెట్టారని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో లో కనీస వేతనం =ం 24000/ ఇస్తామని పకటించి నా రేవంత్ రెడ్డి ఇప్పుడు మాట మార్చాడు రాష్ట్రంలో స్కీం వర్కర్లుగా అంగన్వాడి, ఆశ , ఎన్ఆర్ఈజీఎస్ ,ఎన్ ఆర్ హెచ్ ఎం, సర్వ శిక్ష అభియాన్ కింద 3 లక్షల కు పైన కార్మికులు పనిచేస్తున్నారని విరు ఏ కేటగిరి కిందికి వస్తారో స్పష్టత లేదని ప్రస్తుతం అమలులో ఉన్న వేతనాల కంటే కూడా తక్కువగా ఉన్న వేతన సవరణను పున:సమక్షించాలని డిమాండ్ చేశారు.

# అంతర్రాష్ట్ర దొంగల నియంత్రణకు వరంగల్, కాజీపేట స్టేషన్లలో 24 గంటల పోలీసు నిఘా

- కమిషనర్ సున్‌ప్రీత్ సింగ్ ప్రత్యేక కార్యాచరణ
- నాలుగు ప్రత్యేక బృందాల ఏర్పాటు
- వేలిముద్రలు ముఖ గుర్తింపు సాంకేతికతతో అనుమానితుల తనిఖీ

**కరపత్రం ప్రతినిధి వరంగల్, మే 22**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల ఇతర రాష్ట్రాలకు చెందిన నేరగాళ్లు ఇళ్లలో చోరీలు,గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్న ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ముఖ్యంగా ఉత్తర భారతదేశానికి చెందిన దొంగలు రైల్వే మార్గాన్ని వినియోగిస్తూ వరంగల్ నగరంలోకి ప్రవేశించి నేరాలకు పాల్పడి తిరిగి అదే మార్గంలో పరారవుతున్నట్లు విచారణలో తేలింది.దేశంలోని వివిధ రాష్ట్రాలను అనుసంధానించే కీలక కేంద్రాలుగా ఉన్న వరంగల్,కాజీపేట రైల్వే స్టేషన్లను నేరగాళ్లు ఆశ్రయిస్తున్న నేపథ్యంలో, అంతర్రాష్ట్ర దొంగల నియంత్రణకు పోలీస్ కమిషనర్ సున్‌ప్రీత్ సింగ్ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నారు.ఈ



ప్రణాళికలో భాగంగా రాష్ట్రంలో తొలిసారిగా అదనపు డీసీపీ (క్రైమ్స్) బాలస్వామి,సీసీఎస్ ఏసీపీ సిద్ధయ్యల పర్యవేక్షణలో నాలుగు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు.ప్రభుత్వ రైల్వే పోలీసులు (జి ఆర్ పి),రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పిఎఫ్) సమన్వయంతో వరంగల్,కాజీపేట రైల్వే స్టేషన్లలో రెండేసి బృందాలు నిరంతరం విధులు నిర్వహిస్తున్నాయి.దేశంలోని పలు ప్రాంతాల నుంచి,ముఖ్యంగా ఉత్తర భారతదేశం నుంచి వచ్చే రైళ్లలో అనుమానాస్పదంగా కనిపించే ప్రయాణికులను ఈ బృందాలు గుర్తించి తనిఖీలు నిర్వహిస్తున్నాయి.అనుమానితుల సామానుతో పాటు వారి వ్యక్తిగత వివరాలను సేకరిస్తున్నారు.అనంతరం ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్,వేలిముద్రల ఆధారిత గుర్తింపు సాంకేతికత సహాయంతో దేశవ్యాప్తంగా ఉన్న నేరస్థుల డేటాబేస్‌తో అనుమానితుల వివరాలను సరిపోలుస్తున్నారు.గతంలో నేరచరిత్ర ఉన్నట్లు తేలితే సంబంధిత వివరాలు క్షణాల్లోనే పోలీసుల సాంకేతిక పరికరాల్లో ప్రత్యక్షమవుతున్నాయి.దీంతో వెంటనే పోలీసులు అప్రమత్తమై అనుమానితులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్నారు.విచారణ సందర్భంగా సేకరించిన ప్రతి వివరాన్ని రికార్డుల రూపంలో భద్రపరుస్తున్నారు.ప్రతి ప్రత్యేక బృందంలో నలుగురు సభ్యులు ఉండగా,వీరు షిఫ్టుల వారీగా 24 గంటల పాటు రైల్వే స్టేషన్లలో నిఘా కొనసాగిస్తున్నారు.వరంగల్ కమిషనరేట్ పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ అంతర్రాష్ట్ర దొంగల కదలికలను కట్టడి చేసే దిశగా చర్యలు చేపడుతున్నారు.

# హనుమాన్ విగ్రహం ఘటనపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

- దాస్యం వినయ్ భాస్కర్ వెంటనే క్షమాపణ చెప్పాలి
- కాంగ్రెస్ పిసిసి మాజీ కార్యదర్శి సయ్యద్ రజాలి

**కరపత్రం ప్రతినిధి కాజీపేట, మే 22**

న్యూ శాయంపేట హనుమాన్ విగ్రహం ధ్వంసం ఘటనపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని కాంగ్రెస్ పీసీసీ మాజీ కార్యదర్శి సయ్యద్ రజాలి ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకే ఘటన జరిగిందంటూ ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా సయ్యద్ రజాలి మాట్లాడుతూ.. హనుమాన్ విగ్రహం ధ్వంసం ఘటనను ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా తీసుకుందని, ఇప్పటికే పోలీసు శాఖ సమగ్ర దర్యాప్తు చేపట్టిందన్నారు. విచారణ పూర్తి కాకముందే రాజకీయ లబ్ధి



కోసం అధికార పార్టీ ప్రజా ప్రతినిధులపై ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. ప్రజల్లో అపోహలు సృష్టించి రాజకీయంగా లాభపడాలనే ప్రయత్నమే బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యల వెనుక కనిపిస్తోందన్నారు. మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని రజాలి డిమాండ్ చేశారు. ఆధారాలు లేకుండా వ్యక్తుల ప్రతిష్టను దెబ్బతీసే విధంగా మాట్లాడటం ప్రజా స్వామ్య రాజకీయాలకు మంచిది కాదన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధినే ప్రధాన అజెండాగా ముందుకు తీసుకెళ్తోందని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, డివిజన్లలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజా ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటోందన్నారు.ప్రజా సమస్యలపై చర్చించాల్సిన ప్రతిపక్ష నాయకులు మతపరమైన ఘటనలను రాజకీయ రంగు పులమడం దురదృష్టకరమన్నారు. సమాజంలో శాంతి, సామరస్యాలను కాపాడాల్సిన బాధ్యత అన్ని రాజకీయ పార్టీలపై ఉందని, మతపరమైన ఘటనలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సయ్యద్ రజాలి హితవు పలికారు.